క్లుప్తంగా

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



పుస్తకాలు బహూకరిస్తున్న ఆచార్య కేశవరావు

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల గ్రంథాలయానికి తాను రచించిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్, ఇండియన్ కాంట్రాక్ట్ యాక్ట్ పుస్తకాలను విశ్రాంత ఆచార్యుడు ఆచార్య వి.కేశవరావు బహూకరించారు. వాటిని బుధవారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి చేతుల మీదుగా న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి.విజయలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కె.సీతామాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌కు ఏయూ డాక్టరేట్

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కెమిస్ట్రీ విభాగం పరిశోధక విద్యార్థి మెఖమాటం సుధీర్‌కు ఏయూ డాక్టరేట్ లభించింది. ఆచార్య బి.వెంకటేశ్వర రావు పర్యవేక్షణలో ×రిజియోసెలెక్టివ్ సింథసిస్ ఆఫ్ 1- అరైల్ నాఫ్తలీన్స్ కాంజుగేటెడ్ ఈనోన్స్, లిగ్నన్ లాక్టోన్స్ బై టిరిఫ్లిక్ యాసిడ్ కెటాలిసిస్×అంశంపై జరిపిన పరిశోధనకు ఆయన్ను డాక్టరేట్ వరించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను సుధీర్ స్వీకరించారు.

గెడ్డ రక్షణకు కంచె ఏర్పాటు



శ్రీకాంత్‌నగర్ వద్ద గెడ్డ అంచున జీవీఎంసీ ఏర్పాటు చేస్తున్న కంచె

ఆరిలోవ: జీవీఎంసీ అధికారులు గెడ్డల ఆక్రమణకు అడ్డుకట్ట చర్యలు చేపడుతున్నారు. అలాగే గెడ్డల అంచున పచ్చదనం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆరిలోవ ప్రాంతం శ్రీకాంత్ నగర్ వద్ద గెడ్డకు రోడ్డుకు మధ్య ఇనుప కంచె ఏర్పాటు చేస్తున్నా రు. ఇక్కడ సుమారు కిలో మీటరు పొడవున గెడ్డ అంచున ఈ కంచె ఏర్పాటు జరుగుతోంది. కంచె దాటి లోపలకు ఎవరు ప్రవేశంచకుండా, గెడ్డ సలం ఆక్రమించి బడ్డీలు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపడుతున్నారు. ఈ కంచె లోపల పచ్చదనం ఏర్పాటు చేసి అందం కోసం పూల మొక్కలు నాటనున్నారు. ప్రస్తుతం ఈ పనులు కొద్ది రోజులుగా జరుగుతున్నాయి.

ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించండి

- బీజేపీ నాయకురాలు, సినీ నటి నమిత



సమావేశంలో మాట్లాడుతున్న సినీనటి నమిత

ఎంవీపీకాలనీ : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ నాయకురాలు, సినీ నటి నమిత కోరారు. బుధవారం విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆమె లాసన్స్ బే కాలనీలోని పార్టీ కార్యాలయంలో జరిగిన పదాధికారుల సమావేశంలో మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇదే తరహా ఒరవడి కొనసాగాలంటే మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మేడపాటి రవీంద్ర, విశాఖ జిల్లా ఇన్‌చార్జి పుట్ట గంగయ్య, శ్రీకాకుళం ఇన్‌చార్జి విజయానందరెడ్డి, జిల్లా ప్రధాన దామోదర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జాలరిపేట అభివృద్ధికి ప్రణాళికలు



మత్స్యకారులు బహూకరించిన వేట సామగ్రితో వైవీ సుబ్బారెడ్డి, ఎంవీవీ సత్యనారాయణ



సమావేశానికి హాజరైన జాలరిపేట వాసులు



వైఎస్సార్‌సీపీ గుర్తు 'ఫ్యాన్'కు ఓటేయాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ

- 19వ వార్డు సిద్ధం సభలో రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి
- జగనన్న అభివృద్ధి, సంక్షేమమే గెలిపిస్తాయి : ఎంవీవీ

ఎంవీపీ కాలనీ: విశాఖ తూర్పు ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణ గెలుపుతోనే జాలరిపేట అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమవుతాయని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి అన్నారు. 19వ వార్డులో జాలరిపేటలో బుధవారం పార్టీ నాయకుడు జీవీ రామచంద్ర రావు ఆధ్వర్యంలో మేము సిద్ధం–మా బూత్ సిద్ధం పేరిట నిర్వహించిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఐదేళ్ల భవిష్యత్‌కు జాలరిపేట వాసుటు ఒక్క ఓటు దూరంలో ఉన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్తగానే జాలరిపేటకు ఎంతో చేసిన ఎంవీవీ.. ఎమ్మెల్యేగా గెలిస్తే జాలరిపేట భవిష్యత్‌నే మార్చేయగలడన్న నమ్మకం తనకుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని జాలరిపేట వాసులు ఎంవీవీ గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. కులాలకు అతీతంగా జగనన్న అందిస్తున్న పాలనను మరోసారి ఓటు ద్వారా ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మత్స్యకారుల అభివృద్ధికి సీఎం జగన్ చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్లు అందుబాటులోకి వస్తే మత్స్యకారుల జీవన ప్రమాణాలు మరింత పెరుగుతాయన్నారు. వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడుతూ గత 6 నెలల్లో కోట్ల రూపాయలు వెచ్చించి జాలరిపేటలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. తనకు ఒక్క అవకాశమిస్తే ఇదో తరహాలో జాలరిపేటతో పాటు 19వ వార్డును అభివృద్ధి చేస్తానని ఎంవీవీ హామీ ఇచ్చారు. సీఎం జగనన్న అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీని ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ సభలో పార్టీ నగర అధ్యక్షుడు కోలా గురువులు, పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివగణేష్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, పార్టీ నాయకులు రాజబాబు, బోని శివరామకృష్ణ, సూరాడ దాసు, వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకటలక్ష్మి, పలువురు డైరెక్టర్లు పాల్గొన్నారు.

సెక్టార్ అధికారులు నిబద్ధతతో పనిచేయాలి



పలు శాఖల అధికారులతో సమీక్షిస్తున్న ఆర్‌వో మయూర్ అశోక్

మహారాణిపేట: సార్వత్రిక ఎన్నికల్లో సెక్టార్ అధికారులు క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేయాలని తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, రూట్ అధికారులతో ఎన్నికల ప్రక్రియపై జరిగిన సమావేశంలో జేసీ మాట్లాడారు. ఎన్నికల్లో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని, ఈ ఐదు రోజులు ఎన్నికలకు సంబంధించిన పనుల్లో నిమగ్నమై నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ముందు రోజే ఎన్నికల మెటీరియల్‌తో సహా వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్ల వద్ద సిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద షామియానాలు, తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులతో పాటు రెండు కంటే ఎక్కువ పోలింగ్ స్టేషన్లు ఉన్న ప్రాంతాల్లో బారికేడ్లు, విద్యుత్ తదితర ఏర్పాట్లు ముందుగానే చేయించుకోవాలని చెప్పారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వివరాలతో పాటు రూటు తెలిసేలా బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ మెటీరియల్‌ను 12న ఏయూలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద అందజేస్తామన్నారు. చెక్ లిస్టు ద్వారా పరిశీలించుకుని వారికి కేటాయించిన బస్సుల్లో మధ్యాహ్నం బయలుదేరి వెళ్లాలని స్పష్టం చేశారు. పోలింగ్ రోజున శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, ఎన్నికలు సజావుగా జరిగేలా సెక్టార్ అధికారులు, రూటు అధికారులు, పీవోలు, ఏపీవోలు, ఇతర ఎన్నికల అధికారులు సమన్వయంతో, సంయమనంతో పని చేయాలని కోరారు. అనంతరం పోలింగ్ సమయంలో చేపట్టవలసిన కార్యక్రమాలు, ఈవీఎంల వినియోగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జేసీ వివరించారు.

ఎంవీవీకి ఆదర్శనగర్ ఎస్సీ కాలనీ మద్దతు



ఎంవీవీ సత్కరిస్తున్న ఆదర్శనగర్ యువకులు

ఎంవీపీ కాలనీ: వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు 17వ వార్డు ఆదర్శ నగర్ ఎస్సీ కాలనీ ప్రజలు మద్దతు ప్రకటించారు. ఈ మేరకు కాలనీకి చెందిన 500 కుటుంబాలకు చెందిన ప్రజలు ఆది ఆంధ్రా యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ గేదెల లావణ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంవీవీని వారంతా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంవీవీ మాట్లాడుతూ తనకు మద్దతుగా నిలిచిన ఎస్సీ కాలనీ యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. తూర్పు ఎమ్మెల్యేగా తన గెలుపులో కీలకంగా వ్యవహరించాలని కోరారు.

థర్డ్ పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఎంవీవీ పాల్గొన్నారు. తనకు మద్దతు ప్రకటించిన అసోసియేషన్ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకుడు గేదెల నాగరాజు, జేసీఎస్ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం నేడు



దాబాగార్డెన్స్: జోన్–3 పరిధిలో తాగునీరు సరఫరా చేసే ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులకు గురైనందున గురువారం పలు వార్డుల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీనగర్ వెజిటబుల్ మార్కెట్ వద్ద టీఎస్సార్ నుంచి బ్లాక్–6, 7 రిజర్వాయర్‌కు తాగునీరు సరఫరా చేసే 600 ఎంఎం డయా జీఆర్‌పీ పంపింగ్ ప్రధాన పైప్‌లైన్ మరమ్మతుల నిమిత్తం జీవీఎంసీ మంచి నీటి సరఫరా విభాగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నీటి సరఫరా విభాగం ట్యాంకర్ల ద్వారా సంబంధిత ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేస్తుందని, ఆయా ప్రాంతాల వాసులు సహకరించాలని కోరారు.

అంతరాయం కలిగే ప్రాంతాలు..

- 16వ వార్డు(పార్టు) కేఆర్‌ఎం కాలనీ, శివాలయం ఏరియా
- 22వ వార్డు(పార్టు) న్యూ రేసపువానిపాలెం, పిఠాపురం కాలనీ, పిఠాపురం వుడా క్వార్టర్స్, పీతలవానిపాలెం, శివాజీపాలెం
- 23వ వార్డు(పార్టు) మద్దిలపాలెం, ఆటోమొబైల్ రోడ్డు, కృష్ణా కాలేజ్ రోడ్డు, మద్దిలపాలెం ఆర్టీసీ డిపో రోడ్డు, గాయత్రి స్కూల్ రోడ్డు, పెద్ద నుయ్యి ఏరియా
- 24వ వార్డు(పార్టు) చైతన్యనగర్

వావ్.. సర్కారు దవాఖానాలు

డెవలప్‌మెంట్ వాచ్

పట్టణ పేదలకు సర్కారు వైద్యం చేరువ చేయాలన్న దృఢ సంకల్పంతో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం వైఎస్ జగన్ నగరంలో వార్డుల్లో నివాసాలకు దగ్గరలో వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల(యూపీహెచ్‌సీ) నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 10వ వార్డు ఆదర్శనగర్ ప్రాంతం వివేకానందనగర్, 11వ వార్డు బాలాజీనగర్, 13వ వార్డు ఆరిలోవ కాలనీ, శ్రీకృష్ణాపురంలలో అందుబాటులో ఉన్నాయి. 15వ వార్డు మద్దిలపాలెం, 16వ వార్డు ఇసుకతోట, 20వ వార్డు చినవాల్తేరు, 21వ వార్డు పిఠాపురం కాలనీలో యూపీహెచ్‌సీలు ఏర్పాటు చేశారు. ఏడుగురు వైద్య సిబ్బంది, ల్యాబ్‌లు, 10 పడకలు, సమావేశ గది, మందులు, మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు అన్ని కేంద్రాల్లోనూ ఉన్నాయి. ఒక్కో యూపీహెచ్‌సీ ఏర్పాటుకు రూ.1.10 కోట్ల చొప్పున నిధులు వెచ్చించారు.

– ఆరిలోవ



16వ వార్డు ఇసుకతోటలో యూపీహెచ్‌సీ



10వ వార్డు వివేకానందనగర్ యూపీహెచ్‌సీ



11వ వార్డు బాలాజీనగర్‌లలో యూపీహెచ్‌సీ



13వ వార్డు శ్రీకృష్ణాపురంలో యూపీహెచ్‌సీ

సింహగిరి.. భక్తఝురి



పుష్కరిణిలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

సింహాచలం: గంధం అమావాస్యను పురస్కరించుకుని బుధవారం సింహగిరికి భక్తులు పోటెత్తారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని ఇలవేల్పుగా పూజించే ఉత్తరాంధ్ర జిల్లాల్లోని మత్స్యకారులు, గ్రామీణ ప్రాంత భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం రాత్రికే సింహాచలం చేరుకున్న వీరంతా బుధవారం తెల్లవారుజామున కొండదిగువ వరాహ పుష్కరిణిలో స్నానాలు ఆచరించారు. స్వామివారి ప్రతిరూపాలుగా వెంట తీసుకొచ్చిన కోలలను పుష్కరిణి గట్టుపై ఉంచి పూజలు చేశారు. వంటలు వండి కోలలకు ఆరగింపు చేశారు. అమృత కలశాలు, పండ్లు సమర్పించారు. కుటుంబసమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. మెట్లమార్గం ద్వారా సింహగిరి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. గరిడీ నృత్యాలు చేస్తూ స్వామిని కీర్తించారు. పుష్కరిణి నుంచి అడవివరం మార్కెట్ కూడలి వరకు ఉన్న మార్గం భక్తజన సంద్రంగా మారింది. సింహాచలం దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాస మూర్తి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే ధ్యేయంగా ప్రచారం



21వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సత్యనారాయణ సతీమణి నాగజ్యోతి



ఈస్ట్ పాయింట్ కాలనీలో ప్రచారం చేస్తున్న ఎంవీవీ కుమారుడు శరత్, తదితరులు

బీచ్ రోడ్డు: సంక్షేమం, అభివృద్ధి కావాలంటే ఫ్యాన్‌కు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ సతీమణి నాగజ్యోతి, కుమారుడు శరత్ కోరారు. బుధవారం జీవీఎంసీ 21వ వార్డులో వారు విస్తృతంగా ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి గడిచిన ఐదేళ్లలో వైఎస్ జగన్ సర్కారు చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కోసం వివరించారు. మహిళలకు బొట్టుపెట్టి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసేందుకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గన్నమనేని పద్మ, వార్డు అధ్యక్షుడు మధుపాడ రవికుమార్, మందాడి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఏయూ క్యాంపస్: ఈస్ట్ పాయింట్ కాలనీ, బీచ్ రోడ్డు ప్రాంతాలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ కుమారుడు శరత్ ప్రచారం చేశారు. విశాఖ పరిపాలన రాజధాని కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవీవీ సతీమణి ముళ్లపూడి నాగజ్యోతి, వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి, మండల అధ్యక్షుడు మువ్వల సురేష్, నందిని సీతా మహాలక్ష్మి, జి.శ్రీదేవి పాల్గొన్నారు.

ఎంవీవీ గెలుపునకు కృషి చేద్దాం

ఎంవీపీ కాలనీ: వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ గెలుపునకు అందరం సమష్టిగా కృషి చేద్దామని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయచందర్ పిలుపునిచ్చారు. బుధవారం 18వ వార్డు వాసవానిపాలెం పోలింగ్ బూత్ 100 పరిధిలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత ఎన్నికల్లో తూర్పు ఎమ్మెల్యేగా ఎంవీవీ సత్యనారాయణను, విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ గెలుపు ఆవశ్యకతను ఓటర్లకు వివరించా రు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వాసుపల్లి ఎల్లాజీ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో యువత చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరిన రజకవీధి యువకులను ఆహ్వానిస్తున్న గన్నమనేని వెంకటేశ్వరరావు

మద్దిలపాలెం : జీవీఎంసీ 22వ వార్డు రజక వీధికి చెందిన గణపతి రజక సేవా సంఘం యువకులు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ వార్డు నాయకుడు చందక సురేష్ సమక్షంలో వారికి పార్టీ సీనియర్ నాయకుడు గన్నమనేని వెంకటేశ్వరరావు కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, అసెంబ్లీ అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ గెలుపునకు కృషి చేస్తామని పార్టీలో చేరిన యువత తెలిపారు.

సీఎం జగన్‌తోనే ప్రజా సంక్షేమం



9వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎంవీవీ సత్యనారాయణ తదితరులు

ఎంవీపీ కాలనీ: విశాఖ ఎంపీ, వైఎస్సార్‌సీపీ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ఎన్నికల ప్రచారం బుధవారం 19వ వార్డు పెదజాలరిపేటలో జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం సీఎం వైఎస్ జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పీవీ నారాయణ, వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకటలక్ష్మి, సూరాడ దాసు, తదితరులు పాల్గొన్నారు.



బీచ్ రోడ్డు: వైఎస్సార్‌సీపీ తరఫున జీవీఎంసీ 22వ వార్డు మంగాపురం కాలనీలో ప్రచారం చేస్తున్న పోలీసు హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ డైరెక్టర్ పీతల గోవింద్



ఆరిలోవ: 13వ వార్డు శివాజీనగర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు కెల్ల సత్యనారాయణ, జిల్లా ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీ పిల్లి వీర్రాజు



ఆరిలోవ: సంక్షేమ రాజ్యం కోసం ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని 9వ వార్డు సంజీవినగర్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు అడ్డాల కృపాజ్యోతి



మద్దిలపాలెం : జీవీఎంసీ 15వ వార్డు సీతమ్మధారలో ఇంటింటి ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీలా వెంకట్, నరాల సత్తిబాబు, త్రినాథ్, బుగత ఏసురత్నం, ఈశ్వరరావు



మద్దిలపాలెం : వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ, విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణకు మద్దతుగా జీవీఎంసీ 16వ వార్డులో ప్రచారం చేస్తున్న పార్టీ తూర్పు ఎన్నికల పరిశీలకుడు మొల్లి అప్పారావు, తదితరులు



ఏయూ క్యాంపస్: వైఎస్సార్‌సీపీ తరఫున 20వ వార్డులో చేస్తున్న పార్టీ నాయకులు మద్ది పోలిరెడ్డి, పండరీబాయి, బి.రమాదేవి, బుజ్జి, తదితరులు



21వ వార్డులో సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు మధుపాడ రవికుమార్, కార్యకర్తలు

బీచ్‌లో యువకుడ్ని రక్షించిన లైఫ్‌గార్డ్స్

దాబాగార్డెన్స్: నోవాటెల్ ఎదురుగా బీచ్‌లో అలలకు కొట్టుకుపోతున్న ఓ యువకుడ్ని జీవీఎంసీ లైఫ్‌గార్డ్స్ రక్షించారు. ఛత్తీస్‌గఢ్ రాయపూర్ జిల్లా భానుపూరికి చెందిన రాహుల్ కుమార్ సింగ్ మద్యం మత్తులో బీచ్‌లోకి వెళ్లిపోతుండగా సందర్శకులు, లైఫ్‌గార్డ్స్ గమనించారు. ప్రాణాపాయ స్థితికి చేరుకున్న ఆయనను జీవీఎంసీ లైఫ్‌గార్డ్ ఎం.ధనరాజు రక్షించి బయటకు తీసుకొచ్చారు.